# గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 102769 సెప్టెంబరు ౨౪ వ తేది ౧౯౩౬ గురువారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ { తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | శా. శ ౧౮౫౮ = శ్రీధాత సం॥ నిజభాద్రపద శు॥ ౹ గురువారము = ౧౯ ఆబాన్ ౧౩౪౫ ఫ. } సంచిక ౪౦


# ప్రాథమిక విద్యావిధానము

## ప్రజాపక్ష విద్యామహాసభవారికి కొన్ని సూచనలు

వ్యాసకర్త

## గంగరాజు రఘునాధరావుగారు

ఎట్టకేలకు ప్రజాపక్ష విద్యామహాసభ సమావేశ పరచుటకు ప్రభుత్వమువా రనుమతినొసగిరి. శ్రీయుత కాశీనాథరావు వైద్యగారు, ఎం. ఏ. ఎల్. ఎల్. బి. అధ్యక్షులుగా వరింపబడుట సంతోషావహము.

ప్రస్తుత పరిస్థితులననుసరించి విద్యామహాసభ వారిపై పెద్ద బాధ్యతలుగలవు. కొన్ని తీర్మానములను గావించి సభ జయప్రదముగా జరిగినదని ప్రకటించినంత దేశమునకు కలుగులాభము యేమంతయు లేదు. ప్రభుత్వమువారు వేలకొలది ధనము విద్యావ్యాప్తికై వెచ్చించుచున్నారు కాని జనసామాన్యమునందు విద్యవ్యాపించుట లేదు. దీనికి కారణమేమియో విద్యామహాసభ వారు కనుగొనవలసియున్నది. గతమహాసభల యందు విచారణసంఘమును నెలకొల్పుటకై తీర్మానింపబడినది. కాని ప్రభుత్వమువారు పూనుకొనలేదు. ఇకనైనను ప్రభుత్వమువారి దృష్టికి తేవలయును.

ప్రాథమిక విద్యావిధానము లోపభూయిష్ఠమైయున్నది. గ్రామపాఠశాలయందు విద్యనేర్చిన బాలుడు తన జీవితమునకు సంబంధించిన విషయములు తెలిసికొనజాలకున్నాడు. అతని కసాయికారుడే లెక్కప్రకారము అప్పులెక్క ప్రకారో తెలియదు. కౌలెన్నియో, మాప లెన్నియో, గ్రామతూకములేవియో నెరు గ నేర్చుకొను ప్రాయము చదువనుకూలము కాదు కొన్ని దినములలో తిరుపతి పాఠశాలలో నేర్చినదంతయు మరచిపోవుచున్నాడు. అతడు పాఠశాలలో చదివిన ఒకవిషయమైనను అతని జీవితములో నుపయోగపడదు. ఒక ప్రాథమిక విద్యయందే కాదీలోపము, ఉన్నతవిద్యయందిట్టి లోపములనేకములున్నవి.

ప్రభుత్వమువారి ప్రాథమిక పాఠశాలలున్న గ్రామములందలి వీధిబడులే మెరుగై యుండెను. అందు గ్రామజీవితమునకు సంబంధించిన విషయములే బోధింపబడుచుండెను. బాలుడు భారత, భాగవతము చదువుకొని కొంతవరకు ఆంధ్రభాషాజ్ఞానము సంపాదించుకొనుచుండెను. ఉత్తరములు వ్రాయుట, దస్తావేజులు చదువుట, దస్తావేజు వ్రాసుకొనుట వడ్డీ ఖండీ లెక్కలు తీయుట నేర్చుకొనువాడు. పెద్దబాలశిక్షయందలి విషయములు కంఠపాఠము చేయించబడుచుండెను. అక్షరములు బలవంతముగా తొలగింపబడినవి. వీధిబడులు మూసివేయబడినవి. పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పబడలేదు.

మనరాష్ట్రమునందు విద్యవ్యాపింపకపోవుటకు ప్రభుత్వమువారి యుద్దేశములుకూడ వెనుకబడుటలేదు. మహారాష్ట్రములు బాల్యావస్థయందే యున్నవి. వ్యవసాయదారులగు రైతులు తగిలాభము పొందుటలేదు. రైతులకు పరిశ్రమ కార్మికులతో సంబంధముదుర్లభమైనది. ప్రజలకు ఆరోగ్యములు ఆర్థికములు. గ్రామములలో మలేరియా, కలరా వ్యాపించిన దున్నపోతుల బలులతో సంహారము తలచబడుచున్నది. ప్రజలకు గ్రామసౌకర్యములు ... మన్నించవలెను. నశింపజేయుటకు పూనుకొనలేదు. దీనికి కారణము విద్యలేమియే.

ఇట్టిపరిస్థితులయందు ప్రజాపక్ష విద్యామహాసభవారి బాధ్యత యెంతకలదో విచారింపుడు. రాబోవు మహాసభయందు ప్రాథమికవిద్యావ్యాప్తికై తగువిధానము ఆమోదించవలెను. యున్న మాన్యశ్రీ అక్బరలీఖాన్ బారెట్లా ధర్మవీర వామనరావునాయకుగార్ల నిర్బంధ ప్రాథమిక విద్యాశాసనము ప్రభుత్వమువారిచే అంగీకరింపబడునట్లు చేయవలయును. అవిద్యను రాష్ట్రమునుండి తొలగించుటకు ఆదిమసాధనము. ప్రభుత్వము ద్రవ్యలోపమని చింతించపనిలేదు. ప్రజలనుండి విద్యాపన్ను వసూలుచేయవచ్చును. ఇప్పుడు ప్రతిజిల్లాబోర్డునందు వేనవేలు మొత్తము లనుభవింపక నిలువయున్నది. ఆద్రవ్యము ప్రాథమిక విద్యావ్యాప్తికై యేజిల్లాధనము ఆజిల్లాలో వ్యయపరుచవచ్చును. ప్రజలు విద్యావంతులైనప్పుడే యితర ప్రజాహితకార్యములు నిర్వహించవచ్చును.

విద్యామహాసభవారు ఆలోచించదగిన రెండవవిషయము భాష. ప్రాథమికవిద్య ప్రజల మాతృభాషయందే గఱుపవలయును. విద్యాశాఖవారు ప్రాథమికవిద్య ఆయా జిల్లాప్రజల మాతృభాషయందే బోధింపవలయునని శాసించినారు. కాని అమలులో మాత్రమట్లు జరుగుటలేదు. దేశభాషలగు ఆంధ్రము, కన్నడము మహారాష్ట్రమునందు అన్ని విషయములలో పరిపూర్ణగ్రంథములు చాలతక్కువ. తెలుగుదియే ఉర్దూ నిర్బంధముగా బోధింపబడుచున్నది. పిల్లలకు మాతృభాషరానిదే పరభాష నేర్పుటవలన యెట్టిచిక్కులు కలుగుచున్నవో వేరుగ చెప్పనక్కరలేదు. కనుక యిట్టి పద్ధతి తొలగించుటకై ప్రభుత్వమువారిని కోరవలయును.

ఇటీవల యకోల విద్యా మహాసభవారు ప్రాథమిక విద్యాప్రణాళిక గ్రామాపనములను వ్రాయించి పరిపూర్ణము చేసి విద్యాశాఖవారికి పంపవలయును. ఈవిషయమున రాబోవు మహాసభయందు ఉపసంఘము నెలకొల్పుట శ్రేయస్కరము. ఉపసంఘము రెండుమూడు నెలలలో గ్రామ స్థితిగతులు బాగుగ నాలోచించి ప్రణాళిక సిద్ధపరుచగలదు. ప్రాథమికవిద్య గ్రామజీవితమునకు సహాకారిగా నుండగలదు. గ్రామపు వర్ధిల్లవలెనని భారతదేశమునందని నలుమూలలనుండి కేకలు వినబడుచున్నవి. ప్రభుత్వము లక్షలకొలది ధనము ఖర్చుచేయుచున్నారు. ముందు ముచేయనున్నారు. కాని ప్రాథమికవిద్య — గ్రామ జీవితమునకు పునాది — సంస్కరింపని ది శాశ్వతమైన లాభము కలుగజాలదు. బాలురకు విద్య ఆరోగ్యము, రోగవిధులు బాల్యము ననేర్చినచో వారు పెద్దవారై ప్రభుత్వ సహాయము లేకనే ఆచరణయందుంచగలరు. గ్రామము ఆరోగ్యస్థితి బాగుపడగలదు. రైతులు నే తలకొంత కృషితో గృహపరిశ్రమలు వృద్ధినొందగలవు. తోటపని నేర్పినచో మనుజుల ఆరోగ్యదాయకమగు ఫలవృక్షములు, తోటలు, పెంపొందగలవు. సహకారమూత్రములు గలుపినచో ముందువారు సహకారసంఘలు నెలకొల్పి తమ ఆర్థిక పరిస్థితులు చక్కబరచుకొనగలరు. ముఖ్యముగా పునాది బాగుచేయుటకు ప్రయత్నించక కొన్నిగ్రామములలో తోటలు వేసి, కొన్ని గ్రామములలో మరుగుదొడ్లను కట్టించి, కొన్ని గ్రామములలో కోళ్లను పెంచిచూపి, కొందరు రైతులు భూములు దీసుకొని అందు వదీనపనిమూలతో దున్ని విన్యాసము చేసిన, గ్రామ సౌభాగ్యము సమకూరునా? ఇదియంతయు గ్రామవాసులనింకను ఆకర్షింపలేదు. గ్రామజనులలో సంస్కారము కోరవలయునన్న మొదట ప్రాథమిక విద్య సంస్కరించి బాలురకు విద్యగఱుపవలయును. వారే రెండుమూడు సంవత్సరముల విదప ప్రవీణులను గ్రామపునర్నిర్మాణమునకూ చించు సంస్కారములను ప్రవేశపెట్టి జయప్రదముగ నిర్వహించుకొనగలరు.

కనుక రాబోవు ప్రజావిద్యా మహాసభయందు ముఖ్యముగా ప్రాథమిక విద్యావ్యాప్తికై ఆలోచించవలసియున్నది. కేవలము తీర్మానములతో లాభముండదు. ఇంతవరకు రెండుసభలు జరిగినవి. ఫలితమేమి? మహాసభ స్థాపించకముందున్న మనస్థితియందుండుటయో ఇప్పుడుకూడ అదేస్థితియందున్నాము.

ఈసంవత్సరము ప్రాథమిక విద్యనొర్పుటకై ఆలోచించవలయును. ప్రాథమిక విద్యావ్యాప్తికై కృషిసల్పవలయును. ప్రభుత్వ పాఠశాలలులేని గ్రామములలో పాఠశాలలు నెలకొల్పింపజేయవలయును. విద్యావిధి ప్రోత్సహించవలయును. మహాసభవారు రెండుమూడు సంవత్సరములు తమసర్వశక్తులను ప్రాథమిక విద్యావ్యాప్తికై వినియోగించవలయును. ఫిర్కాబహలీ తముడాచి యితరకార్యములకై పూనుకొనవలయును. మహాసభ విద్యాశాఖను విమర్శించుటకై సంస్థ గానుండరాదు. ఇప్పటిపరిస్థితులందట్టి యాసమే గాన్పించుచున్నది. ఏసంస్థయైనను అట్టి పద్ధతులవ పెంపొందజాలదు. దేశమునకు ప్రజలకు మేలుగూర్చజాలదు. కనుక మహాసభవారు రాబోవుసమావేశమునందు బాగుగానాలోచించి దేశాభివృద్ధికై పూనుకొనెదరు గాక!

---

# నిజాంరాష్ట్ర పరిపాలనము

"ఈ రాష్ట్రీయ ప్రజలకు ఎన్నియో ఉపయోగకరములగు విషయములు గలవు
తెలుగులోనే గాక ఉర్దూ, ఇంగ్లీషులలో కూడ ఇట్టి పుస్తక మింతవరకు వెలువడ లేదు"

క్రౌన్ సైజులో ౧౮౦ పేజీలు.

వెల, గోలకొండ పత్రిక చందాదారులకు నాలుగు అణాలు.

ఇతరులకు రు ౦-౬-౦ లు, టపాఖర్చులు ౨అణాలు.

పుస్తకములు వీ. పీ. గాపంపబడవు. స్టాంపులు టపాఖర్చులతో సహా పంపవలెను.

గోలకొండపత్రికా కార్యాలయము,

తూపుబజారు, హైదరాబాదు (దక్కన్)

---

## గోలకొండ కవులసంచిక

| | | | |
|---|---|---|---|
| చందాదారులకు | వెల | రు | ౧-౦-౦ |
| ఇతరులకు | ,, | ,, | ౨-౦-౦ |

---

## చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో నంబరు తెలుపవలెను. లేదేని ఇవ్వబడదు. తమ లేఖలు ను నెర వ్రాయవలెను.

# ప్రయాణ సౌకర్యములవిషయమై ప్రభుత్వమువారి క్రొత్తస్కీము

## రైళ్లు, మోటారులకు పోటీతొలగించుట

### విమానసౌకర్యముల విస్తరణ

ప్రభుత్వప్రకటన శాఖనుండి ఈక్రింది ప్రకటన వెలువడినది:—

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు రైల్ప్రయాణమును రోడ్డుప్రయాణమును పోటీలేకుండ సహకారపద్ధతిపై సాగునట్లు చేయుటకు ప్రభుత్వమువారు ఒకగొప్ప ప్రణాళికను అమలుపరచుటకు ప్రారంభించినారు. ఇపుడు సంస్థానమందు రైలుమార్గము ౧౨౮౦ మైళ్లపొడవున్నది. అందులో ౭౫౦ మైళ్లు బ్రాడ్ గేజి (పెద్దలైను) తక్కినది మీటరుగేజి (చిన్నలైను) యునైటెడ్ కింగ్డము (అనగా గ్రేట్ బ్రిటను మరియు ఐర్లండు)లో దాదాపుఅంతే సమాన విస్తీర్ణమునకు ౨౦ వేల మైళ్లపొడవు రైలుమార్గమున్నది; దీనితో పోల్చి చూచినచో మ.ఘ.వ. నిజాంగారి సంస్థానములో నుండు మొత్తము రైలుమార్గముపొడవు చాలదనిపించును. కావుననే ఈ రైలుమార్గము పొడవును వృద్ధిచేయుటకై అనేకములగు క్రొత్తరైలుమార్గములను వేయించదలచబడినది. ఈలోగా రైల్వేవేయబడని ప్రదేశములలో రోడ్డుపై రాకపోకలసౌకర్యములు ఏర్పాటుచేయుటకు ప్రయత్నము చేయబడుచున్నది. ౧౯౩౨ సం॥కమునుందు ఈరాష్ట్రములో బస్సుసర్వీసులు ప్రైవేటుకంపెనీలచే నడిపించబడుచుండెను. కాని ఈప్రైవేటుకంపెనీల బస్సులు వేళక్రమములేక, జనసమ్మర్దముగలవై, ఛార్జీలు అధికముగమారుచు, రాష్ట్రపురోడ్లను సరిగానుంచువిషయమున ఎంతమాత్రము తోడ్పడకున్నను రైల్వేఆదాయమునకు చాలనష్టము కలిగించుచున్నవి. అందుచే ౧౯౩౨లో రైల్వేశాఖవారు కొన్నిత్రోవలను ప్రత్యేకించి ఆత్రోవలలో ప్రైవేటుబస్సుసర్వీసులు నడవకుండునట్లు నియమించి రైల్వేబస్సులను నడిపించసాగిరి. ౧౯౩౪ నుండి ఆట్టి రైల్వేబస్సులసంఖ్య [illegible] నుండి [illegible]కు హెచ్చినది. ఈసంవత్సరము ఆఖరులోపల [illegible] హెచ్చవచ్చును. ఆలోపలబస్సులు తిరుగురోడ్ల పొడవు లెక్క [illegible] మైళ్లనుండి [illegible] మైళ్లవరకు హెచ్చవచ్చును; అందుకై పెట్టుబడిబస్సు [illegible] అఖరున [illegible] లక్షల [illegible] వేలనుండి [illegible] లక్షలకు హెచ్చగలదు. అనేకప్రైవేటుకంపెనీలవారు [illegible] [illegible] ప్రభుత్వమువారి ఆదాయమునకు [illegible] కాని [illegible] కోల్పోవును. [illegible] ప్రైవేటుకంపెనీల [illegible] [illegible] అన్నిప్రైవేటుకంపెనీలను [illegible] రైల్వే [illegible] ఉద్దేశ్యమైయున్నది.

ప్రభుత్వమువారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పోవున్నవి [illegible] [illegible] రైలు [illegible] [illegible] అందుచే [illegible] పెద్దపెద్ద కేంద్రములలో [illegible] [illegible] సర్వీసును [illegible] ఏర్పాటుచేయబడినవి. ఈవిధము [illegible] ప్రయాణసౌకర్యములను సహకారము చేర్పరచుటవలన వ్యాపారులకును, ప్రైవేటుకంపెనీలకును పో[వు]లాభములు ప్రజలందరి లాభముకొఱకై ప్రభుత్వపుఖజానాకుచేరును. మరియు ఇదివరకుప్రైవేటుబస్సులవల్ల కలుగుచుండిన అసౌకర్యములగు రాకపోకల నియమితవేళలులేకుండుట, ఒక్కతీరులేకుండుట — ఇవిపోయి ఒక్కక్రమపద్ధతి రాకపోకలవేళల నిర్ణయము, తక్కువ ఛార్జీలు అనుసౌకర్యములు సిద్ధించును. సర్కారురైల్వే బస్సులఛార్జీలు మైలీ [illegible] పాయీలనుండి లెక్క కట్టబడుచున్నవి; ఇదివరకు [illegible] పాయీలగుచున్నది.

ఈక్రొత్త సమ్మేళన ప్రణాళికయందు గమనించదగిన, ఒకవిశేషమేమనగా, రోడ్ల నిర్మాణపు విషయములన్నిటిలోను రైల్వేశాఖయు, నిర్మాణశాఖయు, భూవ్యాదాయశాఖయుకలిసి సహకారపద్ధతిపై వ్యవహరించుటయైయున్నది. ఇందువలన రాకపోకల సౌకర్యములను అట్టగోఅగాకాక [illegible] ఆలోచించి నిర్ణయించుకొన్న ఒకమంచిపద్ధతి ననుసరించి ఏర్పాటు చేయవీలగును; ఇట్లేరైల్వేకు తోడుగ నుండు బస్సులను ఏర్పాటుచేయవీలగును. మోటారుబండ్లపై విధించబడుక్రొత్తపన్ను రేట్లు తేది ౧ ఆజూరు ౧౩౪౭ ఫ.నుండి అమలుకురాగలవు; దానివలన ప్రభుత్వమువారి ఆదాయము హెచ్చగలదు: అపన్నంతయు ప్రత్యేకముగ నొకరోడ్డుఫండులో జమకట్టబడును. అఫండుయొక్కపరిపాలనము ఒక "రోడ్లసంఘము" ఆధీనములోనుండును. దీనివలన సాధారణముగానిర్మాణశాఖవారు రోడ్లనిర్మాణమునకై చేయు వ్యయములకు క్రొత్తఅదాయము చేకూరును. ఈపన్ను రోడ్లకుమాత్రమే వ్యయము చేయబడునట్లు నిబంధించబడినది. ప్రభుత్వమువారు తమ రైలు, మోటరుసర్వీసులతోపాటు విమానసౌకర్యముల ఏర్పాట్లనుకూడ ప్రారంభించగలిగినప్పుడు, ఒక్కపరిపాలనాధికారముక్రింద అన్నివిధముల రాకపోకలసౌకర్యములను సమ్మేళనము చేయుటలో ఇంకొకమెట్టు ఎక్కినట్లుఅగును. హైదరాబాదునందు ఒకఏరోడ్రోమును స్థాపించి, విమానవిద్యనేర్పు ఉద్యోగులను, విమానములను నడిపించు ఉద్యోగులను ఏర్పాటుచేసినారు; ఇదిమొదలెట్టు [illegible] [illegible] "హైదరాబాదు ఏరోక్లబ్బు"వారు విమానములనడిపించుటకును [illegible] "ఇండియా [illegible] నంబరు [illegible] [illegible] అవోహించ [illegible] "ఏరోప్లేన్ ఆఫ్ ఇండియా అండ్ [illegible]" వారియొక్క [illegible] [illegible] తగినశిక్షణనిచ్చుచున్నారు. కొద్దికాలములోనే, ప్రభుత్వమువారు [illegible] [illegible], ఢిల్లీలకు తమసొంతవిమానములను నడిపించగలవారు [illegible] [illegible] ఏరోడ్రోములను ప్రారంభించు [illegible] ఆలోచించుచున్నారు. [illegible] [illegible] [illegible] సౌకర్యములనుకలిసి ప్రపంచ[illegible] [illegible] [illegible] [illegible] చేర్పర[illegible] మాయిపు [illegible] [illegible] నున్నది.

[illegible] ప్రయాణసౌకర్యములను ఇప్పుడు తెలిసిన [illegible] [illegible] ప్రయాణములను మెరుగుపరచవలెనని, [illegible] [illegible] పోటీనితొలగించి, ఎక్కువ [illegible] [illegible] రాకపోకల సౌకర్యములనుకల్పించి [illegible] వాణిజ్యమునకును రాకపోకలకును [illegible] లేనిభాగములను అందుబాటులోనికితేవచ్చునని ఆశించుచున్నారు, మరియు ప్రతిప్రదేశమునకును, ప్రతిపరిశ్రమకును దానిదానికి అవసరములకు తగినవిధమున యానసౌకర్య[ముల] ఏర్పాటుచేయుటకై ప్రభుత్వమువారు శ్రద్ధవహించగలరు.

---



---



---

### తోటపనుల ప్రదర్శనము

ఈసారి హైదరాబాదుతోటపనుల కొరకు ప్రదర్శనమును ౧౯౩౭ జనవరి [illegible] తేదీవరకు హైదరాబాదులో జరుపనుద్దేశించినారు. తోటల పోటీకూడ యుంటుంది. పరీక్షకులు నగరమందలి తోటలన్నింటిని తిరిగిచూచి, శ్రేష్ఠములైనవాటికి బహుమతులనిత్తురు, అని పత్రికటనశాఖవారు ప్రకటించినారు.

---

# తెలంగాణా వార్తలు

## ఏడవ ఆంధ్ర మహాసభ షాద్‌నగరం

### ఏర్పాటులు ప్రారంభమైనవి

[illegible] సురవారం [illegible] ఆంధ్ర మహాసభ [illegible] చందాలు వసూలు చేయుటకై ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుతులు [illegible] రెడ్డిగారు, [illegible] ఆహ్వాన సంఘ కార్యదర్శి [illegible] తెలంగాణ [illegible] గారును, కార్యదర్శులగు [illegible] గారు [illegible] గ్రామములకు వెళ్లి [illegible] అటనుండి [illegible].

మ. రా. రా. శ్రీ, అనంతారెడ్డి దేశముఖులు రు. 200-0-0 [రెండువందలు] [illegible] ఇతర విధమైన సహాయముకూడ చేయుదుమని తెలిపిరి. ఆహ్వానసంఘమువారు [illegible] కృతజ్ఞులు.

ఆహ్వానసంఘపక్షమున విరాళములు వసూలు చేయుటకై శ్రీయుతులు [illegible] రెడ్డి గారు [illegible], [illegible] గ్రామములను, శ్రీయుతులు సీతారాం [illegible] బాలానగర్, రంగారెడ్డిగూడెము [illegible] గ్రామములలోను, [illegible] గ్రామములను పర్యటనము చేయుచున్నారు. ఈ ప్రాంతముల [illegible] విరాళములు [illegible] నమ్ముచున్నాము.

[illegible] పాఠశాల [illegible] వారి [illegible] జతపర్చబడినది.

ఈ క్రింద సరదారించిన షాద్‌నగరవాసులు ఆహ్వానసంఘమువారికి వాగ్దానము చేసిన విరాళముల వివరము

శ్రీయుత సీతారాం బాలకిషన్ గారు 25-0-0
,, [illegible] లాల్ గారు 11-0-0
,, [illegible] నారాయణగారు 5-0-0 (పూసారం)
,, [illegible] గారు 10-0-0
,, [illegible] వీరభద్రప్పగారు 25-0-0
,, [illegible] కృష్ణయ్యగారు 15-0-0
,, ముప్పిడిశెట్టి బుచ్చిలింగం } 10-0-0
,, [illegible] శెట్టి బసప్పగార్లు }
,, గోలిపు చెన్నప్పగారు 5-0-0
,, అందోలు నారాయణగారు 10-0-0
,, దండు లింగయ్యగారు 5-0-0
,, మిరాణం చంద్రయ్యగారు 5-0-0
,, [illegible] కృష్ణయ్యగారు 10-0-0
,, [illegible] గౌరయ్యగారు 10-0-0
,, అర్థం వెంకయ్యగారు 15-0-0
,, చెన్నారం రంగయ్యగారు 6-0-0
,, [illegible] లాల్ భాగీరద్ గారు 5-0-0
,, [illegible] బాలయ్యగారు 5-0-0
,, [illegible] వెంకట్రామయ్యగారు 5-0-0
,, గజ్జల చంద్రయ్యగారు 16-0-0
,, [illegible] చన్నయ్యగారు } 25-0-0
,, [illegible] చల్లయ్యగారు }
,, [illegible] రామయ్యగారు 3-0-0
,, [illegible] మల్లప్పగారు 15-0-0
,, [illegible] గారు 4-0-0
,, [illegible] వెంకయ్య 7-0-0
,, [illegible] బసప్ప ,, 3-0-0
,, [illegible] పల్లి వీరప్ప ,, 3-0-0
,, మామిడి లింగప్ప ,, 5-0-0
,, [illegible] నరసింలు ,, 2-0-0
,, [illegible] వీరప్ప ,, 3-0-0
,, గాండ్ల వీరమల్లయ్య ,, 3-0-0
,, [illegible] కృష్ణయ్యగారు 7-0-0
,, [illegible] వెంకయ్య ,, 5-0-0
,, [illegible] నారాయణ ,, 7-0-0
,, [illegible] లింగయ్య ,, 5-0-0
,, [illegible] నరసింలు ,, 7-0-0
,, [illegible] వీరయ్య ,, 2-0-0
,, [illegible] వెంకయ్య ,, 4-0-0
,, [illegible] శరణప్ప ,, 2-0-0
,, [illegible] మల్లయ్య ,, 2-0-0
,, [illegible] సిద్దయ్య ,, 7-0-0
,, [illegible] సంగప్ప ,, 2-0-0
,, [illegible] ,, 3-0-0
,, [illegible] సింగ్ ,, 2-0-0
,, [illegible] వీరప్ప ,, 2-0-0
,, [illegible] బసప్ప ,, 2-0-0
,, [illegible] నాగన్న ,, 5-0-0
,, [illegible] చంద్రప్ప ,, 5-0-0
,, [illegible] రామయ్య ,, 5-0-0
,, [illegible] నరసింలు ,, 5-0-0
,, [illegible] శెట్టి శివప్ప ,, 5-0-0
,, [illegible] లింగయ్య ,, 2-0-0
,, [illegible] ,, 2-0-0
,, [illegible] శెట్టి [illegible] ,, 5-0-0
,, [illegible] లింగయ్య ,, 5-0-0
,, [illegible] శెట్టి రామలింగయ్య ,, 5-0-0
,, [illegible] రెడ్డి ,, 2-0-0
,, [illegible] శంకరప్ప ,, 2-0-0
,, [illegible] సంగయ్య ,, 2-0-0
,, [illegible] ,, 5-0-0
,, [illegible] లింగయ్య ,, 2-0-0
,, [illegible] ,, 2-0-0
,, [illegible] గోపయ్య ,, 15-0-0
,, [illegible] వీరయ్య ,, 2-0-0
,, [illegible] ,, 5-0-0
,, [illegible] నరసింలు ,, 5-0-0
,, [illegible] మల్లయ్య ,, 8-0-0
,, [illegible] గోవిందుగారు 10-0-0
,, చన్నారం [illegible] గారు 8-0-0
,, గోటూరు వీరన్న గారు } 25-0-0
,, [illegible] రంగయ్యగారు }
,, [illegible] రామన్న గారు 15-0-0
,, [illegible] రామయ్యగారు 25-0-0
,, [illegible] లింగమ్మగారు 10-0-0
,, [illegible] శరణప్పగారు 5-0-0
,, [illegible] గారు 15-0-0
,, [illegible] రామిరెడ్డిగారు 5-0-0
,, [illegible] రెడ్డి [illegible] గారు 5-0-0
,, [illegible] గారు 4-0-0
,, [illegible] లాల్ [illegible] గారు 4-0-0
,, [illegible] చెల్లయ్యగారు 8-0-0
,, [illegible] రామచంద్రయ్యగారు 8-0-0
,, [illegible] శంకరయ్యగారు 15-0-0
,, [illegible] నరసయ్యగారు 25-0-0
,, [illegible] నారాయణ గారు 25-0-0
,, [illegible] శెట్టి నర్సింలు 10-0-0
,, అనంతారెడ్డి ,, 200-0-0

మొత్తం 846-0-0

కె. వెంకటనర్సయ్య
ఆహ్వానసంఘ సహాయ కార్యదర్శి

# గణపతి ఉత్సవమునకు అనుమతికై హనుమకొండ పౌరుల విజ్ఞప్తి

తాలుక్దారుగారి సమాధానము

వరంగల్లు, ఆఘాన్ ౧-

హనుమకొండ హిందుపౌరులు రెండు వారముల క్రితము, ఆఘాన్ ౧౨వ తేది గణపతి ఉత్సవము జరుగగలదనియు, గణపతి సేవ బజారు అబ్దుల్లబిపాగారి దర్గాముందునుండి వెళ్ళగలదనియు, వినిపించు నొక విజ్ఞప్తిని మండలాధికారిగారివద్ద పెట్టుకొనిరి. ఈ విజ్ఞప్తిపై మండలాధికారిగారు, తాలూకా అధికారిగారికి విచారణచేసి తెలుపగలందులకు ఆజ్ఞాపించిరి. తాలూకా అధికారిగారు తమనివేదికలో అనుజ్ఞ నివ్వవలసినదిగా సిఫారసు చేసినటుల తెలియుచున్నది. దీనిపై తిరిగి మండలాధికారిగారు, హిందూ మహమ్మదీయుల వాజ్మూలములతో సహా తాలూకా అధికారిగారిని తమ అభిప్రాయ మివ్వవలసినదనియు దానివెంట నక్షాకూడ పంపించవలెననియు ఆజ్ఞాపించిరి. ఈ ఆజ్ఞానుసారము తహశీలుకచేరిలో వాజ్మూలములు తీసికొనుటకై ఏర్పడిన తేదీరోజు హిందూ మహమ్మదీయులు హాజరుండిరి మహమ్మదీయ పక్షమున ఇరువురి హిందు సాక్షుల వాజ్మూలములు తీసికొనబడెను. వారు తమ వాజ్మూలములలో, "మేము ఈ గ్రామములో సుమారు ఏబది సంవత్సరములనుండి ఉన్నాము. మేమెప్పుడు ఈదారిని గణపతి సేవ వెళ్ళుట కనియుండలేదు గడచిన సంవత్సరము మాత్రము పోలీసువారి ఏర్పాటుచే ఈదారిన సేవ వెళ్ళినది ఆరోజు పార్టీలు ఏర్పడి కలహములు జరుగునను భీతికూడ జనించెను. మా గణపతి ఉత్సవసేవ ఎల్లప్పుడును వరంగల్లు కళాశాల కుడివైపు రోడ్డుమీదుగా కొలసను క్రమము వెళ్లును. గడచిన సంవత్సరము ఉత్సవమునకు చాలా కొద్దికాలముండగా ఆజ్ఞకై విన్నపము పెట్టుకొనబడుటచే విచారణ చేయుటకు సమయముచిక్కక, జరుపబడిన తీవ్రప్రయత్నములచే విధిలేక దర్గా ముందునుండి వెళ్లుటకు వాదుకకు విరుద్ధముగా ఆజ్ఞ ఇవ్వబడినది" అని చెప్పిరి

ఇటీవల పెట్టుకొనిన విన్నపముపై మండలాధికారిగారు, "ఇకమీదట ఇటువంటి విజ్ఞప్తులు మాసము దినములకుముందు పెట్టుకొనవలెను అటులైన పూర్తిగా విచారణ చేయుటకు వీలుచిక్కును ఒక సంవత్సరము ఆజ్ఞ ఇవ్వబడినంతమాత్రమున అది ప్రమాణముగ తీసుకొనుట ఎట్లుపొసగును" అని వ్రాసినటుల తెలియుచున్నది

[అజంన్యూస్]

# మహబూబునగరము జిల్లాలో నూతన పాఠశాలలు

మహబూబునగరము, ఆఘాన్ ౫ -

కల్వకుర్తి తాలూకాలోని రఘుపతిపేట గ్రామములోను, మహబూబునగరము తాలూకాలోని కోటాపూర్ గ్రామములోను మరియు మక్తల్ తాలూకాలోని ధన్వాడ గ్రామములోను ఒక్కొక్క బాలికల ప్రాథమిక పాఠశాలయును, మహబూబునగరము తాలూకాలోని కోడేపల్లి గ్రామములోను మరియు మహబూబునగరము తాలూకాలోని గణపురము ఒక్కొక్క బాలికల తెనుగు పాఠశాలయున్ను, పర్గితాలూకాలోని గుండవరం గ్రామములోను మరియు నాగరకర్నూలు తాలూకాలోని మద్దిగట్ల గ్రామములో జరిత్యార్థము ఒక పాఠశాలయున్ను మెహరు ౧వ తేది ౧౩౪౬ ఫ. నుండి ప్రారంభించబడినవి. నారాయణపేట మరియు ఉప్పునుంతల ... ఉర్దూ బాలికల పాఠశాల విద్యార్థుల రాకపోకలకై ఒక్కొక్క ఎద్దులబండి ఏర్పాటు చేయబడెను.

(అజంన్యూస్)

# జనగామలో ౭ అణాల పంట

జనగామ, ఆఘాన్ ౫.

ఈవారములో రెండుమూడు వర్షములు మందముగా వర్షించినవి. సజ్జలు, జొన్నలు పొట్టకువచ్చినవి. సజ్జచేలకు తెగులు తగులుచున్నది. ఈసంవత్సరము పంట రూపాయలో ఏడెనిమిదణాలు కావచ్చునని తలంపబడుచున్నది.

కొన్నిరోజులక్రింద రక్షకశాఖ మొహతెమీంగారు దౌరాచేసి, యిక్కడి రక్షకశాఖ చేరీలు పరిశీలించిరి. రామచంద్ర దొంగతనము అభియోగములో అనుమానముపై అరెస్టుగావింపబడిన ఒకడు పోలీసుపటేలుచే పరీక్ష చేయించబడెను. ఒకరోజు మంచినీయ్యత్రాగెదనను నెపముచే పోలీసుపటేలు వెంటవెళ్లి పోలీసుపటేలు ఆలోచనలోనిమగ్నుడై యుండు సమయముగాంచి పలాయనమాయెను ఇప్పటికినితనికై వెదకుచు నేయున్నారు.

(అజంన్యూస్)

# హనుమకొండ స్త్రీల పాఠశాల

వరంగల్లు ఆఘాన్ ౫.

హనుమకొండ స్త్రీల ఉన్నత పాఠశాలను గ్రామమునకు వెలుపలభాగములోకి మార్చగలరనేవదంతి జనించినది ఆభాగము ప్రభుత్వాధికారులయిండ్లకు దగ్గరగానున్నది ప్రస్తుతము ఏ ఇంటిలోకి మార్చుచున్నారో అగ్రహారము కీ॥ శే॥ మౌల్విహాదీమహమ్మదురఫీ (సిషన్ జడ్జి) గారిదని తెలియుచున్నది ఈమార్చబడుచున్న స్థలము హనుమకొండ, వరంగల్లు, మట్టెవాడలకు దూరముగానుండుటచేత తమబాలికలను రాకపోకలకు కష్టముకలుగునని, హనుమకొండ, అన్ని ప్రదేశములవారికి మధ్యభాగములో నున్నందున ప్రస్తుతము హనుమకొండలో నెలకొల్పబడిన పాఠశాలస్థలము మార్చరాదని స్థానిక పౌరుల అభిప్రాయమైయున్నది. (అజంన్యూస్)

## తెల్కపల్లి విశేషాలు

[స్వ. వి]

౩—౧—౧౩౪౬

ఈగ్రామము నాగర్ కర్నూలు తాలూకాలో చేరి నాగర్ కర్నూలునుండి ౧౨ మైళ్ల దూరమున రాజదారిపైనున్నది దీనిజనసంఖ్య ౧౬౪౫౩ గృహసంఖ్య౩౩౪ గలదు. గ్రామములో బాటలు పరిశుభ్రముగ లేవు లోకల్ఫండువారిచే బావులు ఇచ్చట కట్టించబడియున్నవి గ్రామములో పోలీసు నాకయున్నది అచ్చట ౯ లుగురు పోలీసు జవానులుందురు బాలుర ప్రాథమిక పాఠశాలగలదు. ఇందులో ముగ్గురు ఉపాధ్యాయులు, ౧౦౦మందిబాలురు వున్నారు గ్రామజనసంఖ్యనుబట్టి బాలురు ఎక్కువమంది వుండవలెను, ఒడిలో నాలుగవతరగతివరకు ఉన్నది, తెనుగుల నేర్పబడుచున్నది బాటసమీపమున లోకల్ ఫండు ప్రయాణీకుల విశ్రాంతిభవనముగలదు

ఇచ్చటినుండి లింగాల ౧౨మైళ్లదూరమున నున్నది ఈగ్రామములో బీదలు చాలమంది కనపడుచున్నారు వర్షములులేనందున బీదలు చాల విచారపడుచున్నారు. పశువులు యింతవరకు నెమ్మదిగాయున్నవి జనులు శీతజ్వరములతో నున్నారు

# సహారా ఎక్స్ట్రా

SAHARA GUARANTEED BLADE

శుభ్రమైన మన్ననీక్షౌరములకొరకు సహారా ఎక్స్ట్రాబ్లేడును వాడుడు.

౫ బ్లేడ్లు గల పాకెట్ వెల 4 అణాలు

పోస్టుబాక్సు నెం. 154, బొంబాయి.

ఇంకొకచట్టము

"తనమాతృభాషాజ్ఞానము లేనివాడు భారతీయుడని ఏమనవలెను? అతనిని భారతీయుడని చెప్పదగునా?"

# గోలకొండపత్రిక

# GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాం రాష్ట్రమునందు వర్తకము చేయువారు నిజాం రాష్ట్రములోని ఆంధ్రులలో విరివిగా వ్యాప్తియగు గోలకొండపత్రికలో ప్రకటనలు ప్రకటించుట లాభకరము.

Vol. 11. | Thursday 24—9—1936 | No. 40

నవాబు అజంజాబహద్దరుగారు ఈదిగువ విధానమున ఉపన్యసించిరి:—

మహోన్నతతవహించిన ఓ ప్రభూ!

నేను సవినయముగా సైనికపక్షమున మీకు ఆయురారోగ్యాభివృద్ధికి భగవంతుని ప్రార్థించుచు, మీకును, మీ ప్రభుత్వమునకును సదా మేము విధేయులమేనని ప్రమాణము చేయుచున్నాను.

నా అధికారముక్రింద ప్రతివిషయమున సైన్యము ఈసంవత్సరము చాలా అభివృద్ధిగాంచినదని తెల్పుటకు మిక్కిలి సంతసించుచున్నాను.

మా సైన్యము నా అధీనములో సర్వముల ప్రశంసనీయమగు శిక్షణలోనున్నది. మరియు సిపాయీలవసతులకై కొంతడబ్బు వ్యయపరచవలసియున్నది. వసతులేర్పడినతర్వాత యింకా అభివృద్ధిగాగల నమ్మకముగలదు. ఈ మొత్తము అభివృద్ధి ప్రభువరేణ్యుని శ్రద్ధాతిశయము లేకారణములు. ప్రభువుగారి అధికారము మాపై శాశ్వతముగానుండుటకు ప్రార్థించుచున్నాము.

ఈవిజ్ఞప్తిపై ప్రభువరేణ్యుడు ప్రథమమునుండి ఈపదవిని నెరవేర్చుటలోగల అతిశ్రద్ధ మును మిక్కిలిప్రశంసించుచు ప్రత్యుత్తరమిడిరి

ప్రార్థనానంతరము సైన్యాధిపతిగారు రెండు శ్రీ త్రిపతాకములనిడిరి. అవి సైన్యమునకు ఒసగబడెను. తరువాత ప్రభువుగారు గృహోన్ముఖులైరి.

### పౌరులఉత్సాహము

శ్రీ యువరాజాగారు షహజాది దరషహావారు మరియు షహజాదా మొజ్జంజాబహద్దరుగార్లతో మోటరులో ఒయటకి విజయముచేసిరి, పౌరులు మిన్నుముట్టునట్లు కరతాళధ్వనులు సలుపుచుండ తమ నివాసస్థానమగు "బెల్లావిస్టా" కు వెంచేసిరి.

---

## నగర రక్షకశాఖవారి పేరేడు

---

నిజాం ప్రభువరేణ్యుని జన్మదినోత్సవసందర్భమున సిటీపోలీసు పరేడుగ్రౌండులో నగర రక్షకశాఖవారి పేరేడుజరిగెను. ఉత్సవములో పాల్గొనిన గౌరవనీయులకుగాను మైదానమునకు దక్షిణమున అందముగ డేరాలఏర్పాట్లు గావింపబడెను గొప్పగొప్ప ప్రభుత్వోద్యోగులు ఉత్సవమున పాల్గొనిరి. వీరందరు నగర రక్షకశాఖాధ్యక్షులవారిచే ఆహ్వానింపబడిరి ఉదయము గం॥ లకు అందరు సమావేశమైరి. పేరేడు జరుగునప్పుడు వచ్చిన ప్రముఖులమూడా సత్కరించిరి.

ప్రధానామాత్యులగు సర్ మహారాజాబహద్దరుగారు మైదానమునకు విజయముచేయగనే ఆనిశ్ఛితపతాకము ఎత్తబడెను. మదద్గారుయగు మౌల్వీ మీర్ సాదతలీ గారి అధికారమునక్రిందలుజరుపబడెను. మొత్తముపటాలు నాలుగువర్గములుగా విభజింపబడియుండిరి. మొదటివర్గమునకు లెఫ్టెనెంటు సయ్యదు అమీనోద్దీన్ గారును, రెండవవర్గమునకు మౌల్వీ హాఫిజ్ యూనస్ మిర్జాగారును, మూడవవర్గమునకు మౌల్వీ సయ్యదు ఖ్వాజామొహియొద్దీన్ గారును మరియు నాల్గవవర్గమునకు మౌల్వీ గులాంముర్తజాగారును కమాండర్లుగా నియమింపబడిరి. ఆశ్వికదళ, స్లోమార్చ్ ఆరమ్ము, జనరల్ సాల్యూట్, ప్రెజెంటుఆరమ్ము, ఆర్డరుఆరమ్ము మొదలగునవి జరిగినతర్వాత మార్చిఫాస్ట్ జరిగెను. అనిశ్ఛితపతాకముముందట సర్ మహారాజాబహద్దర్ గారు మరియు నగర రక్షకశాఖాధ్యక్షుడుగారు నిలిచియుండ, వారి ముందునుండి వరుసగా దోషములలకించిరి. పిమ్మట ఆరబులు, మనసుకరగించుధ్వనులచే నడచిరి. అనంతరము మదద్గారుప్రతినిధియగు మౌల్వీ మీర్ సాదతలీగారును ఇతరప్రభుత్వాధికారులు ముందుకుసాగి సలాముఇచ్చిరి

వీరిసలామితర్వాత ప్రధానామాత్యులవారు "నిజాం ప్రభువరేణ్యుని జన్మదినోత్సవ సందర్భమున మీరుగావించిన ఏర్పాట్లు, మీరుజరిపినవినయవిధేయతలను నేను నాహృదయపూర్వకముగా మిక్కిలి గౌరవించుచున్నాను" అని వర్గములతిలకించుచు ప్రాశంసిచ్చిరి తర్వాత వర్గములు మైదానమును వదలెను.

### జిల్లారక్షకశాఖలో ఉత్సవము

ఈఉత్సవసందర్భములో జిల్లారక్షకశాఖ ముఖ్యస్థాని (సదరు నజామతు కొత్వాలు అన్న) పేరేడ గ్రౌండులో పేరేడుజరిపి, తమతమ గల భక్తిని వెల్లడిపరచిరి.

### అదల్ బాగులోవిందు

సాయంత్రము అదల్ బాగులో విందేర్పాటుగావింపబడెను. సుమారు ౬౦౦ అతిథులు పాల్గొనిరి. నిజాంప్రభువుగారు సుమారు ౭గంటలకు దయచేసిరి. ఇతర అతిథులు నమస్కారములొనర్చిరి. ప్రభువుగారు పెండాలమున సింహాసనమధిష్టించినసుండి, సుమారు అర్ధగంటవరకు నజరానాలు ఇచ్చుటజరిగెను. పిమ్మట ప్రభువరేణ్యునితో సహా విందారగించిరి. విందనంతరము కొద్దికాలముతర్వాత గం ౯-౩౦ లకు గృహోన్ముఖులైరి.

విందులో పాల్గొనినముఖ్యలు:—

మేజరు జనరల్ నవాబ్ అజంజాబహద్దరు యువరాజాగారు, నవాబు మొజ్జంజాబహద్దరు, షహజాది దర్షావ బేగంగారు, షహజాది ఫర్హతు బేగంగారు, నవాబు బసాలతుజాబహద్దురు, ఇతర రాకుమారులు, మహారాజాకిషన్ ప్రసాదుబహద్దరు, రైట్ ఆనరబుల్ సర్ అక్బర్ హైదరీ, నవాబు లుత్ఫుద్దౌలాబహద్దురు, నవాబు అఖిల్ జంగుబహద్దురు, నవాబు మెహిదీయార్జంగుబహద్దరు, రాజా శ్యామరాజబహద్దరు, నవాబు సర్ అమీన్ జంగుబహద్దరు, నవాబు ఖర్ నజామతుజంగుబహద్దురు, నవాబు మొయినుద్దౌలాబహద్దురు, నవాబు గాజీయార్జంగుబహద్దురు, నవాబు కమాల్ యార్జంగుబహద్దురు, నవాబు తలావతుజంగుబహద్దురు, నవాబు సాదతుజంగు బహద్దుర్, నవాబు నిజామయార్జంగుబహద్దురు, నవాబు కాజంయార్జంగుబహద్దురు, నవాబు జుల్ఖదరుజంగుబహద్దురు, నవాబు షఖర్ యార్జంగుబహద్దురు, నవాబు రహమతుయార్జంగుబహద్దురు, నవాబు ఖుద్రతు నవాజజంగు బహద్దురు, నవాబుమాషూకుయార్జంగుబహద్దురు, నవాబు నాసరు నూరుద్దౌలా బహద్దురు, నవాబు హాస్టర్ జంగు బహద్దురు, రాజాబహద్దురు రాయ్ విశ్వేశ్వరనాథ్ గారు, రాజాబహద్దురువేంకటరామారెడ్డిగారు, రాజాబహద్దురు బ్రిగేడియరు మిర్జా ఖాదరు బేగు సర్దారుబహద్దరు మొదలగువారు పాల్గొనిరి

---

## జిల్లాలలో నిజాంప్రభువుగారి జన్మదినోత్సవములు

---

### నల్లగొండలో

నల్లగొండ: ఆగష్టు ౧౪:—

జూబిలీ చమన్ వద్ద ప్రముఖులుకూడిరి జండా ఎత్తబడెను. తర్వాత వినయముతో జండాకు వమస్కారములుచేసిరి నిజాం ప్రభువరేణ్యునికి ఆయురారోగ్యాభివృద్ధికై భగవంతుని ప్రార్థించిరి పిమ్మట అందరును వెడలిపోయిరి.

(అజంన్యూస్)

### ఖానాపురములో

ఖానాపురా ఆగష్టు ౧౩

శుక్రవారమురోజు జన్మదినోత్సవకార్యక్రమము మొదలిడిరి. పురాతన క్రీడావినోదరంగమును శుభ్రపరిచి, పలువిధములగు రంగులకాగితముల పూలచేతలంకరించి సాహిపతాకము కొకపైపు నిలవబెట్టిరి. ఉత్సవారంభమునకు ముందే పోలీసుఅధికారులు, సాహుకారులు మొదలగు గ్రామవాసులుచేరిరి, పాఠశాల స్వచ్ఛందదళము వారు చేతులలో చిన్నపతాకము లనుధరించి ఆనందగీతములపాడుచు ఉత్సవములో పాల్గొనిరి. పోలీసువారిని, స్వచ్ఛందదళమువారు సలామిఇచ్చిరి తర్వాత నపాఠశాలోపాధ్యాయులగు శ్రీయుత టి. నర్సయ్యగారు, మహబూబు అలీగారు, ప్రధానోపాధ్యాయులగు మహమ్మదుహుసేన్ ఖాన్ గారు నిజాం ప్రభువరేణ్యునికి, రైతులఎడగలదయను మిక్కిలి కొనియాడుచు తమఉపన్యాసమునుముగించిరి. బాలురకు మిఠాయి వస్తువులకొరకు రెండవ తుండలాధికారియగు మౌల్వీ అహమదు మొహియొద్దీన్ గారు రు ౨౦ లు అనుగ్రహించిరి. తిరిగి సాయంత్రము తాలూకా అధికారియగు మౌల్వీ మహమ్మదు నయీముల్లాబేగుగారి అధ్యక్షతన సమావేశముజరిగెను. స్వచ్ఛందదళమువారు కొన్ని క్రీడల ప్రదర్శనము సలిపిరి. ప్రదర్శనానంతరము అధ్యక్షులవారు బహుమానము లొసంగిరి. అనంతరము సమావేశము ముగించిరి.

(రహబరు)

* * * *

### పర్భణీలో

రజబు ౧౪ తేది

నిజాం ప్రభువరేణ్యుని జన్మదినోత్సవసందర్భమున పోలీసువారి పెరేడుగ్రౌండులో జండాలు మొదలగువాటిచే అలంకరించిరి. మైదానములో పతాకము ప్రతిష్ఠించిరి. ఉదయము ఎనిమిదిగంటలకు గ్రామములోగల స్థానికోద్యోగులును, న్యాయవాదులును మరియు ఇతర ప్రముఖులు రావించిరి. సరిగా ౯ గంటలకు పతాకము ఎత్తబడెను. పోలీసువర్గములు సలాము ఇచ్చిరి. సైన్యోద్యోగులకు ఆకులు వక్కలు ఇచ్చిరి. అక్కడ ప్రార్థన పాడబడెను. తర్వాత ప్రజాపక్షమున నిజాం ప్రభువరేణ్యునికి ప్రార్థన తంతిద్వారా పంపుకొనిరి.

[అజంన్యూస్]

* * *

### మోమినాబాదులో

మోమినాబాదు ౭ రజబ్

ఈగ్రామమున నిజాంప్రభువరేణ్యుని జన్మదినోత్సవము జరుపుటకు ఖాపురా మైదానమున న్యాయవాదులును, ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు మొదలగువారు సమావేశమైరి. [illegible] గారి యింటినుండి ఖ్యాండువాద్యముతో [illegible] ఉపాధ్యాయులు, న్యాయవాదులు, [illegible], సాహుకార్లు, అరబులు, పోలీసులు కలిసి మైదానమునకేగిరి. అక్కడ న్యాయాధికారిగారు ౧౦ గంటల సమయమున అసఫీపతాకము నెత్తిరి పోలీసువారి సలాముఇవ్వబడెను. ఉపాధ్యాయులు [illegible] మౌల్వీ అబ్దుల్ కరీం గారు కవిత్వము చదివిరి ప్రభువరేణ్యునికి ఆయురారోగ్యాభివృద్ధికై ప్రార్థించిరి.

[అజంన్యూస్]

* * *

### ఇతరపల్లెలలో

కరీంనగర్లులోను, కరీంనగరము తాలూకా నల్లగొండలోను, ఇతర జిల్లా ప్రధానస్థలములలోను ప్రభువరేణ్యుని జన్మదినోత్సవము ఘనముగా జరిగినట్లు వార్తలువచ్చినవి.

---

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.

# నిజాంరాష్ట్రములో క్షామము

## దుక్కిపశువులకు మేతలేదు, రైతులకు తిండిలేదు.

### దేవరకొండ తాలూకా

### వ్యవసాయపరిస్థితులు

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ తాలూకాలో వర్షాకాలారంభ దినములలో తృప్తికరములగు వర్షములచే కుంటలు చెఱువులు నిండెను ఇంకొన్ని వర్షములు కురియునను నమ్మకముచే చెఱువుల, కుంటల క్రింద మొత్తము భూములు సేద్యము చేసిరి. రోహిణి మృగశిరల తర్వాత కార్తెలలో మంచివర్షములు లేనందున చెఱువులలోని నీరు ఊటయిపోయి. వరిపంటలు ఎండిపోవుచున్నవి. చింతపల్లియను గ్రామములో చెఱువుక్రింద వేసిన సుమారు ౨౫౦-౩౦౦ ఎకరముల నారు ఇప్పుడు పూర్తిగా ఎండిపోయినది. ఈధాన్యమునిలువ వుండిపోయిన, రైతులకిప్పుడు ఉపయోగముగానుండెడిది. ఎండిపోయిన పైరు పశువుల మేతకొరకుతప్ప వేరువిధముగా ఉపయోగములేదు. ఇతరపరిస్థితులు తరిమ్మాగ్రామములలోని చెఱువులక్రింద తటస్థించినవి. బావుల క్రిందిపొలములకు మాత్రము మోటలచేనీరు పారించుచున్నారు. కాని పశువులకు మేతలేకపోవుటచే మోటలాగునంతటి శక్తిలేనివిగా అయిపోయినవి. ఈతాలూకాలోనేగాక నల్లగొండ జిల్లాలోని ఇతరతాలూకా గ్రామాలలోకూడా రైతులస్థితి ఈమాదిరిగానేయున్నది. ఇక్కడ విశేషముగా అవులచే మోటలాగించుచుందురు. దీనికి కారణము ఎద్దులకంటె అవులు తక్కువధరలో లభించుటయే! ప్రస్తుతము మేతలేకపోవుటచే అవులుకూడా మోటలాగునంతశక్తిలేనివై యున్నవి.

ఖరీఫుపైరులుమాత్రము బాగుగాఉన్నవి. ఈపైరు ఫలితము రైతులకుకొంత లభించునని నమ్ముచున్నారు; కాని, పచ్చికబయళ్లలో పచ్చిక బొత్తుగా లభించుటలేదు. ఈపరిస్థితులిటులనే ౧౦-౧౧ మాసములవరకుండిన చొప్పమొదలగువాటిచే మూడుమాసములకొరకు పశువులకు మేతలభించగలదు. కొంతసజ్జ, జొన్నధాన్యము రైతునకుచిక్కగలదు. ఈధాన్యము బహుశా ఇన్నిరెండు మాసములవరకు సరిపోవును: కాని, ఈధాన్యములోనే విత్తనములకు మిగిలించుకొని, సర్కారిశిస్తులు చెల్లించవలసియుండును. రబ్బి పైరుల ఆశలేదు. భూముల ఏమాత్రము పదునులేదు. ఈతాలూకాలో కారణముగా ఆముదములపంట మిక్కిలిగా ...చుచుండును, కాని, ఈసంవత్సరము కొ...గ్రామములలోమాత్రమే పైరులు వేయబడినవి. తాలిపంటలవిషయము ఎవరికినిఏమి ఆశజనించదు.

[రయ్యతు]

* * *

### మహబూబునగరముజిల్లా

### వ్యవసాయకుల కష్టములు

వర్షాకాలారంభ దినములలోనే గడచినసంవత్సరములోకంటె ఎక్కువవర్షము వర్షించుటచే ఇంకా ముందుకూడావర్షము కురియగలదనే ఆశతో చెఱువులక్రింది మొత్తము భూములను సేద్యము చేసిరి. నాగరు కర్నూలు మరియు అమరాబాదు లో ఈజిల్లాలోని ఇతరతాలూకాలలోకంటె ఎక్కువవర్ష ముండుటచే ఖరీఫుపంటలుమంచిగా ఉండుటయేకాక పచ్చిగడ్డికూడ పడినది. కాని అబీపైరులుమాత్రము మంచిస్థితిలోలేవు. పైరు లెండిపోవుచున్నవి. పర్గితాలూకాలోని పులిజాలలోను మరియు ఈగ్రామమున కొన్ని పైరుల కొన్ని గ్రామములలోతప్ప, పర్గి, కల్వకుర్తి తాలూకాలలోని అబీపైరులు ఎండిపోవుటయేగాక జొన్న మరియు రాగుల పైరులుకూడా ఎండిపోవుచున్నవి మొత్తముపై ఆముదములు కొద్దిగా వేవేయబడినవి. ఈసమయమున వర్షములుకురిసిన, ఆముదములుమరియు జొన్నపైరులవక్కు ఆశకలదు బావులక్రింది అబీపైరులు ఏలాగుగనో ఫలించు నమ్మకముకలదు; కాని, తాబిపైరులుమాత్రము సేద్యముకాజాలవు. బావులలోని నీరుఅప్పుడే లోతుకు పోయినవి, మేతలేకుండుటచే తాబిపైరులకునుఊయు నీరు మోటలద్వారా అందించుశక్తి పశువులలోలేదు ఇన్నివిధములగు, ఇబ్బందులలో బాధపడుచున్న రైతులను చుట్టుపట్ల గ్రామములలో దొంగలబాధవార్తలు మరింతభయపెట్టుచున్నవి దొంగలు మిక్కిలిగా ధాన్యము దొంగిలించుచున్నటుల తెలియుచున్నది. ఇటీవలనే షాదేపల్లి మార్కెటుకు ధాన్యముతెచ్చుచున్న కొన్నిబండ్లను రాత్రిసమయముకొందరుతస్కరులు ఆపించిధాన్యమును దొంగిలించినటులవార్తలు తెలియుచున్నవి. పర్గితాలూకాలో కొందురుగు, మొగిలిగిద్ద, మరియు చుట్టుప్రక్కల గ్రామములలోతప్ప తరిమ్మాగ్రామములలో పైరులు బొత్తిగా ఎండిపోవుచున్నవి.

పర్గితాలూకాలోని గ్రామములలో చాలావరకుతరిభూములు సేద్యముకాలేదు. పైరులకు రెండువేళలమోటలు కట్టవలసిన అవసరమున్నను ఒకపూటమాత్రము మోటలుకొట్టుచు ఒకపూటపశువులకు మేతసంపాదించుకొనుటయందునిమగ్నులగుచున్నారు. ఇట్టువారు సాధ్యమైనంతవరకు పాటుపడుచున్నను పశువులకుతృప్తికరముగా మేతలభించుటలేదు. చెఱువులలో నీరు బొత్తిగాలేనిచే మోటబావులలోనినీళ్లుపశువులకు త్రాపుచున్నారు. ఇటీవల హైదరాబాదులో వర్షించినవర్షము హైదరాబాదు చుట్టుప్రక్కలవరకుమాత్రమే ఉండెను. ఇప్పుడువర్షములుకురియనియెడల పైరులన్నిఎండిపోగలవు. ఆముదముపైరులు ఇదివరకేఎండిపోయినవి.

జమాకతుపై కొందరికిమాత్రము సాహుకార్లుధాన్యము అప్పుగాఇచ్చుచున్నారు. దీనిచేసామాన్యులగు రైతులకుకష్టము వాటిల్లుచున్నది. ప్రభుత్వాధికారు లెవరైనను జిల్లామొత్తము పశువులస్థితియు, పైరులపరిస్థితులును వివరముగా తెల్పు నొకరిపోర్టును ప్రభుత్వోన్నతోద్యోగులకుపంపిన, తగుసమయమున ప్రభుత్వపక్షమున నేదైనసహాకారము లభించుటకు రైతులకుగలదు.

[రయ్యతు].

* * *

[స్వకీయవిలేఖరి]

అలంపూరు, ౧౯ అక్టో:—

### క్షామము

గ్రామగ్రామములలో రైతులు విరాటపర్వము భక్తితో చదివినను, వర్షములు రెండుమాసాలనుండి బొత్తిగాలేవు. పునాసపంటలు కొన్ని గ్రామాలలో ఎండిపోయినవి. కొన్నింటిలో వాడుపట్టుచున్నవి. పుబ్బకార్తెలో కొలిఅంటుచినుకులుపడగా అనేక గ్రామాలవారుకు బొరొకూళ్లుపెట్టి పోగానువారులు నాటించిరి. రెండు దినాలలో వారులు గాలికెగిరిపోయెను. వేరుసెనగల విత్తులు తాలూకానిండుగా అపారముగా వేసియుండిరి. ఒక్కొక్కరైతు ౧౦ తూములు పుట్టి రెండుపుట్లవరకు విత్తనము ఒలిపించి వేయించెను. అంతయు వ్యర్థమయ్యెను.

### నీటికరువు

ఈ తాలూకాకృష్ణా, తుంగభద్రానదులమధ్య నుండినను అనేకగ్రామాలకు నీటివసతులేలేవు. రెండుగ్రామాలలో వాననీరు అపుకొని అకుళ్లునీటినే సర్వమునకు వాడుకొనుచున్నారు. మన్నెదొరగారు రాయచూరులో చాలా తాలూకాలలో బావులుత్రవ్వించిరి: కాని, యీతాలూకారైతులు కొందరు దరఖాస్తులు పెట్టుకొని మొరపెట్టుకొనినను లాభము లేకపోయెను. ఈసంవత్సరము వర్షాభావముచే రైతులఘోష అపారము. మేతలకెపుడుకూడా సంభవించిన ఆశకు వేరుసెనగ, పొగాకు, నీలి, నువ్వుగుపంటలకు ఎక్కువభూమిని గతసంవత్సరము వినియోగించినందున, ఈసంవత్సరము పంటలు మలసల మాడిపోయినందున మేతలు కరువైనవి.

### తహశీల్దారుగారి బిచ్చము

ధర్మమూఅన్నట్లు తహసీల్దారుగారు క్షామనివారణార్థము గ్రామగ్రామములో దానికనిదీనకని ౪౦, ౫౦, ౬౦ రూపాయలవంతున కూలీలపనికై మంజూరీయిచ్చినారు. దీనితో ఏమౌను "కాకాయ వాస్యాత్లవణాయ వాస్యాత్" ఒకవేళ సహాయముచేయవలెననిన వేరే మార్గాలున్నవి. బావులుత్రవ్వించుటకిది మంచిసమయము. మరియు వాగులపై కల్వర్టులు వేయించవచ్చును. ప్రతిఊరిచుట్టును దొంగులు సదరము చేయించవచ్చును.

### పన్ను మాఫీ

ప్రభుత్వమువారు పునాసపన్ను మాఫీచేయకుండిన రైతుది అధోగతియగును. ఈతాలూకారైతులు చాల అప్పులపాలైనారు. దగ్గరనే సరిహద్దులోని అంగ్రేజీ ఇలాకాలో కర్నూలు మార్వాడీలు తాలూకాఅంతటను మితిమీరిన వడ్డీలతోకూడిన అప్పులిచ్చి రైతులను పీల్చి పిప్పిచేసినారు. ఇంకనువదలకున్నారు. కర్నూలులో దావాలుచేసి ఈతాలూకా రైతులపై డిక్రీలుపొంది వారంట్లు తీసుకొని యున్నారు. అందుచేత చాలామంది రైతులు కర్నూలుకు పోవుట మానినారు. అంతటితోపోలేదు. అలంపూరు, రాయచూరులోను దావాలుచేసినట్టు వినినాను. ఇటువంటిస్థితిలో క్షామం సంభవించడము, కూలీలు దుర్భరా. వ్యవసాయవ్యాపారము, అప్పులవాండ్ల తగాదా, ...లనినప్పుడు ఇంకేమిచెప్పవలెను. ... వారు పునాసపన్నులు మాఫీచేసిన ... త్యంతరము కానరాదు.

* *

### సేడం తాలూకా

మొహరుఅఖరువరకు వర్షములలో రైతులపరిస్థితులు చా... లుగానున్నవి. మొహరునెల మ... మునాడు స్వంతపశులఒకపూట... లలో, మందిరములలో ప్రార్థన... నవి. ధాన్యములధర హెచ్చిపోవు... దొరకుట అతిదుర్లభమైనది మేత లేక... చాలామందిరైతులు తమపశువులను అమ్ము... చున్నారు. సంపన్నులగువారు బీదవారలపై కరుణచూపించుట ఇంతవరకు తటస్థపడలేదు.

మాసాంతమున విద్యుచ్ఛక్తి [బర్కి] అధికారి వచ్చియుండెను. విద్యుచ్ఛక్తిశాఖ అధ్యక్షుడుకూడారాగలడని వార్త తెలియుచున్నది. గ్రామములో విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు చేయబోవుచున్నారు. రహదారిబాటలపైని దీపముల వెలుతురు ససరించవలసినదని తలచుచున్నారు.

[అజంన్యూసు]

... ... ...

### గంగావతిలో

శీతోష్ణస్థితి బాగుగానున్నది. వర్షములుబొత్తిగా లేవు. మేఘములు ఆవరించుకొనుటచే వర్షమువచ్చునను నమ్మకమును వీచెడిగాలిచే చెల్లచెదరైనమేఘములు చెడగొట్టినవి, రైతులుచాల కష్టపరిస్థితులలోనున్నారు. మొదటవర్షించినకొద్దివర్షములప్పుడువేసిన పైరులు ఎండిపోవుచున్నవి. అట్టిచెల్కలను రైతులు తిరిగిమన్ని భూముల సరిచేసుకొనుచున్నారు.

ఎండవేసవిచే తిరుగెల ప్రస్తుతిపచ్చుచున్నది. కూలిచేసుకొనువారు తమ నివాసముల మార్చుకొనుచున్నారు. తుంగభద్రప్రాజెక్టు పని ఆరంభించి కూలీలు మొదలగు వారలకు జీవనోపాధి కల్గునని ఆశించుచున్నారు. ఇక్కడి తాలూకా అధికారియగు శ్రీయుత అబ్బాసుఅబ్బాసు. బి. ఏ. ఎల్, ఎల్. బి. గారు గ్రామాభివృద్ధియందును శ్రద్ధగైకొనువారు ప్రతిరోజు రెండు పర్యాయములు విహారముగా బయలుదేరి గ్రామమెల్ల పరిశీలింతురు. పారిశుధ్యవిషయములలో తగుశ్రద్ధ తీసికొనబడుచున్నది.

(అజంన్యూసు)

... ... ...

### మేల్వాడలో

అక్టో ౯

ఈగ్రామము గుల్బర్గాజిల్లాలోని, సేడం తాలూకాకు ఆరుమైళ్లదూరమునగలదు ఈ గ్రామమున గొప్పగొప్పవారు వేటకొరకు, విహారార్థము దయచేయుచుందురు. ప్రసిద్ధిజెందిన అక్కలమ్మ చెఱువుఅను నొక చెఱువుకలదు. ప్రతి వర్షాకాలములో ఈచెఱువు ౫౦ అడుగుల ఎత్తుగల అలుగునుండి నీరుపొర్లును. చూచువారికి ఆహ్లాదకరముగానుండెడిది. కాని ఈసంవత్సరము అట్టిచెరువు ఎండుముఖముపించినది, అబిపైరులు నాశనమైపోయినవి

ఈగ్రామముజనసంఖ్య ౨౫౦౦. వీరిలో ఎక్కువగా నేతపనివాండ్లు, మహమ్మదీయులు మొదలగువారుగలరు. వారుకేవలము నేతపనిమీదనే జీవించుచుండెడివారు: కాని, గిర్నీబట్టలు రావారంభించిననాటినుండి వీరలలో ఆర్థికదుస్థితి ప్రబలిపోయినది

పదివేలరూపాయల వ్యయముతో నొక పాఠశాలభవనము నిర్మించుచున్నారు. గుల్బర్గానుండి సేడం మరియు కోడంగల్లువరకు నూతనముగా నొకరోడ్డు వేయబూనుకొనినట్లు తెలియుచున్నది అరోడ్డుబాట ఈగ్రామమునుండేవెళ్లును. కావున ఈ గ్రామపౌరులు సంతోషించుచున్నారు. ఈగ్రామమున కొన్ని మంచిదృశ్యములుకలవికా... విహారయోగ్యమై యున్నది. రోడ్డుకా... నపో యింకను రమ్యముకాగలదు...

(అజంన్యూసు)

...

### ...నాబాదులో

...దే రైతులదుస్థితి అతిఘోరమై ప్రభుత్వము, ప్రభుత్వోద్యోగ్రస్థహృదయులగు ప్రసన్నులించవలసియున్నది. ఈజి... ౫-౯ అంగుళములకంటె ...చనందున ఖరీఫుపైరులు ఎ...పుటటుండ, భూమిపై మే... పచ్చిక పశువులకులభించుట ...దుశాఖ తాత్కాలిక కా... గారుపశువులమేత కఱవు ...నివారించుటకుగాను పె...కులలో ఇదేతాలూకా ...అను గ్రామములో భూ...లసమావేశము నొకదా...ాదు తాలూకాయొక్క... నివేదిక ఈకిందవ ఈయ...బడినది.

### ...తకఱవు

తమపశులకు ...యునంతమేత క్రయముచేయుటకు రైతులకద్ద లేకుండుటచే వారిపశువులు కొన్ని మరణించుచున్నవి. కొన్నికొన్ని చోట్లలో పశువులను పచ్చికకుబదులు పెసర, సెనగపొట్టు మరియు రాగిజడులను మేపుచున్నారు. ప్రథమమున వర్షముచే పెరిగిన పచ్చికబయళ్లలోనిపచ్చిక అంతతటతోనే ఆగిపోయి జవదినము ఎండిపోవుచున్నది. ఈప్రాంతములలో మిక్కిలిగా చొప్పనే వినియోగించుటవాడుక. గడచిన ఖరీఫు పదివేలఎకరములును రబ్బీ మూడువేలఎకరములును పైరు ఫలించుటచే ఆచేచొప్పను ఇంతవరకు వాడుచున్నారు. ఈసంవత్సరము ఖరీఫు పదునాలుగువేల ఆరువందలఎకరములజొన్నపైరు ఫలించినది. కాని, ఈపైరులస్థితి బాగుగాలేదు. గడచినసంవత్సరము మెహరునెల రెండవవారమువరకు ౧౨-౨౦ అంగుళములవర్షముమాత్రమే వర్షించెను. కాని చివరవర్షములో ఒకేసారి ౪ అంగుళములవర్షము కురియుటచే పంటలు మేల్కొనినవి. ఈసంవత్సరము ఇంకావర్షముకురియుగల దినములుకలవు. మెహరు, అక్టో మాసములలో మంచివర్షములు వర్షించిన ఈతాలూకామొత్తములో ఖరీఫు మరియు రబ్బీపైరులక్రింద ఏ...దివేలయెకరములు జొన్నసేద్యమగునని నమ్మకముగలదు.

ఈసంవత్సరము అనుకదిక్కవెయిల ఎకరముల భూమి రైతులవల్ల గ్రామకంఠములవల్లనూ ప్రత్యేకముగా పశువులమేతకొరకై వదలివేయబడినది; కాని, ఆప్రదేశములలోకూడమేతలభించునమ్మకములేదు.

ఈతాలూకాలో మొత్తము గ్రామము

[ ౨ వ పేజీ చూడుము ]